విలేఖరులు కావలెను
ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..
స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com

ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి

# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక
TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :68 నల్గొండ బుధవారం 28-05-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ పేజీలు : 4 వెల : రూ.1/-

## "నకల్ కర్నేకే లియే అకల్ చాహియే" అంటూ పాక్‌పై ఎద్దేవా



హైదరాబాద్,పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అందజేసిన చిత్రపటం బహుమతిపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కువైట్‌లో భారతీయ ప్రవాసులతో జరిగిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాట్లాడిన ఓవైసీ, పాకిస్తాన్ చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ఉద్దేశిస్తూ, "నకల్ కర్నేకే లియే అకల్ చాహియే" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. "2019లో చైనా సైన్యం నిర్వహించిన డ్రిల్‌కు చెందిన ఫోటోను ఇప్పుడు పాక్ సైన్యం 'ఆపరేషన్ బన్యాన్' విజయంగా చిత్రీకరించి ప్రధానికి బహుమతిగా ఇస్తున్నారంటే ఎంత దిగజారిపోయారో అర్థం అవుతుంది" అని ఆయన మండిపడ్డారు. పాకిస్తాన్ చేస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలు నమ్మకం పెట్టకూడదని, అధికారిక భారత ప్రభుత్వ ప్రకటనలకే మద్దతు ఇవ్వాలంటూ ప్రవాస భారతీయులకు ఓవైసీ సూచించారు. భారత్ అంతర్జాతీయంగా శక్తిమంతమైన దేశంగా ఎదుగుతున్న వేళ, ఇలాంటి అనాథా ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ప్రయత్నాలు ఎంత సిగ్గుచేటో అని విమర్శించారు.

## ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం...

గాంధీనగర్,మే27: భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోడీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన



ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్య్రం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

## మావోయిస్టులు భారత పౌరులే అయినా చర్చలు చేయరా?

హైదరాబాద్,మావోయిస్టుల మృతదేహాలు అప్పగించడంలో కేంద్ర ప్రభుత్వం కోర్టులను తప్పుదోవ పట్టించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించకపోవడంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు చర్చలకు వస్తామన్నా కేంద్రం తిరస్కరించి వెంటాడి చంపుతామనే పద్ధతి అనుసరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శత్రుదేశం పాకిస్థాన్‌తోనే చర్చలు జరిపి యుద్ధం ఆపేశారని, మావోయిస్టులు భారత పౌరులు అయినా చర్చలు చేయమంటారా? అని రామకృష్ణ ప్రశ్నించారు. మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ మృతదేహంను కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక నిరసన తెలిపింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సహా సీపీఎం, పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నేతలు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రామకృష్ణ మాట్లాడుతూ 'మావోయిస్టుల మృతదేహాలు అప్పగించడంలో కేంద్ర ప్రభుత్వం కోర్టులను తప్పుదోవ పట్టించింది. సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని తెలుగు వారి మృతదేహాలు ఇప్పించాలని నిన్న లేఖ రాసాము. మృతదేహాలు అప్పగించకపోవడంపై సమగ్ర విచారణ జరిపించాలి. మావోయిస్టులు చర్చలకు వస్తామన్నా.. కేంద్రం తిరస్కరించి వెంటాడి చంపుతామనే పద్ధతి అనుసరించింది. ఇది నక్సలైట్లకు, కమ్యూనిస్టులకు మాత్రమే సంబంధించిన సమస్య కాదు. శత్రుదేశం



పాకిస్థాన్‌తోనే చర్చలు జరిపి యుద్ధం ఆపేశారు. మావోయిస్టులు భారత పౌరులు అయినా చర్చలు చేయమంటారా?' అని ప్రశ్నించారు. మా వోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు మృతదేహానికి ఛత్తీస్‌గఢ్ పోలీసులు దహన సంస్కారాలు నిర్వహించారు. శవాన్ని అప్పగించాలని నంబాల బంధువులు కోరినా.. పోలీసులు ససేమిరా అన్నారు. దాంతో నంబాల బంధువులు నిరాశతో ఇంటికి పయనం అయ్యారు. మృతదేహాన్ని అప్పగించలని వేడుకున్నా ఫలితం లేకపోయిందంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జీయన్నపేటలో విషాదచయలు అలుముకున్నాయి. చేసేసి లేక నంబాల కేశవరావు చిత్రపటానికి కుటుంబసభ్యులు నివాళి అర్పించారు.

## సింగరేణి జాగృతి ఆవిర్భావం.. 11 కమిటీలు ఏర్పాటు చేసిన కవిత



హైదరాబాద్, సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ జాగృతి ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామన్నారు. మంగళవారం ఉదయం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో సింగరేణి ఏరియా జాగృతి శ్రేణులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి జాగృతి కమిటీని ఏర్పాటు చేశారు. 11 ఏరియాలకు కో-ఆర్డినేటర్లను కవిత నియమించారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా

ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామని ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలో జాగృతి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి

## అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్..



సూర్యాపేట: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమీషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ మంత్రి ఎంత సంపాదించాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. 'ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీసులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెళ్లాడంటేనే ఆయన బుద్ధి అర్థమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీసులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆ నాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా. ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నది. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర దేశాల ఆహ్వానం మేరకు వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిది.

సిరిసిల్ల ఘటన చిల్లర చేష్ట..

ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్ళం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండి' అని కాంగ్రెస్ నాయకులను జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.


## నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం..



కడప: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు అని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడు.. ఈరోజు ఉదయం కడప గడ్డపై ఆరంభమైంది. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 'ఈ రాష్ట్రాన్ని దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత మహిళలకు పెద్ద పీఠం వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయగలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. 'జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీడీపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. 'కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తలు నమ్మకాన్ని పెంచి పెట్టుబడులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

## బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరం

హైదరాబాద్,నీతి ఆయోగ్ 10వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. అయితే 9వ సమావేశానికి హాజరుకాలేదని గుర్తుచేస్తూ, "అప్పుడు ముఖ్యమంత్రి ఎవరినిమిత్తం, ఎందుకోసం గైర్హాజరయ్యారు?" అనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశాల ఉద్దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న దానిపై కేంద్రం నమ్మకం పెట్టుకున్నదని ఆయన అన్నారు. "రేవంత్ రెడ్డి ఫెడరల్ స్ఫూర్తితో సమావేశంలో పాల్గొనడం సానుకూల పరిణామం. కానీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదు. కనీసం ఇప్పుడు అయినా వాటిని అమలు చేయాలని అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇవ్వాలి," అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. "పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరం. లిక్కర్ కేసులో జైలు నుంచి వచ్చి కవిత ఎవరికి నీతి పాఠాలు చెబుతోంది?" అంటూ ప్రశ్నించారు. కుంభకోణాలకు సంబంధించి కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు వచ్చాయని, ఇవి రాజకీయ నోటీసులు కాకుండా అవినీతి ఆరోపణలపై విచారణ నోటీసులేనని స్పష్టం చేశారు. "కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా విఫలమయ్యారు. కేటీఆర్ ఇప్పటికే అనేక విచారణలకు లోనవుతున్నారు. ఇదే సమయంలో హరీష్ రావు, కవిత వంటి నేతలు



కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఈ నేతలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలి," అన్నారు. ఈటల రాజేందర్‌కు వచ్చిన నోటీసులపై పార్టీ స్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. "ఈటలపై విచారణ జరుగుతుంది. ఈ విచారణలో బీఆర్ఎస్ నేతల అవినీతి ఆరోపణలు బట్టబయలవుతాయని మేము ఆశిస్తున్నాం," అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. "లేఖ బయటకు వచ్చిందన్నదే కాదు.. డీల్ బయటపడినందుకే వాళ్లకు భయం," అంటూ బీఆర్ఎస్ నేతలను మరోసారి విమర్శించారు.

## సంపాదకీయం

బుధవారం 28-05-2025

# అధిక దిగుబడుల కోసం... సరైన సేద్య ప్రణాళికలు

నైరుతి రుతుపవనాలు చాలా ముందుగానే కేరళ తీరాన్ని తాకినట్టు భారత వాతావరణ విభాగం ప్రకటించింది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా ఉండొచ్చని అంచనాలు వెలువరించింది. మన దేశంలో వ్యవసాయానికి రుతుపవనాల వల్ల వచ్చే వర్షాలే కీలకం. కానీ, కొన్నేళ్లుగా అవి దోబూచులాడుతున్నాయి.నైరుతి రుతుపవనాలు చాలా ముందుగానే కేరళ తీరాన్ని తాకినట్టు భారత వాతావరణ విభాగం ప్రకటించింది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా ఉండొచ్చని అంచనాలను వెలువరించింది. మన దేశంలో వ్యవసాయానికి రుతుపవనాల వల్ల వచ్చే వర్షాలే కీలకం. కానీ, కొన్నేళ్లుగా అవి దోబూచులాడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సేద్యానికి సంబంధించి ప్రభుత్వాలు కొన్ని కీలక విధాన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.దేశ ప్రజలందరికీ ఆహారం, పోషకాలను అందించాలంటే నాణ్యమైన వ్యవసాయ దిగుబడులను ఇతోధికంగా పెంచుకోవాలి. ఇందుకోసం ప్రభుత్వాలు ఆచరణ సాధ్యమైన పంట ప్రణాళికలను రూపొందించి, సమర్థంగా అమలుచేయాలి. 2014-15లో తెలంగాణ 45.45లక్షల టన్నుల వరిని ఉత్పత్తి చేసి దేశంలో పదో స్థానాన్ని ఆక్రమించింది. అయితే, 2023-24 నాటికల్లా ఆ రాష్ట్రం 1.68కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. దీనికి ప్రధాన కారణం- సాగునీటి వసతి కల్పనలో ప్రభుత్వం తీసుకున్న చొరవ. ఆంధ్రప్రదేశ్ ఏమో నిర్దేశిత నాలుగు శాతం ఉత్పత్తి పెంపును అందుకోలేకపోతోంది. ప్రణాళికల రచన-అమలు మధ్య సమన్వయ లోపమే ఇందుకు ప్రధాన కారణమన్నది నిపుణుల భావన. నాణ్యమైన విత్తనాలు, నిరంతర నీటి వసతి, సారవంతమైన భూమి, గిట్టుబాటు ధర- వ్యవసాయ దిగుబడుల పెంపునకు నాలుగు మూలస్తంభాల వంటివి. వీటిని దృష్టిలో పెట్టుకుని సేద్య ప్రణాళికలను రచించడం అత్యావశ్యకం.

విత్తన మార్పిడితో మంచి ఫలసాయం

విత్తు బాగుంటేనే దిగుబడి కూడా బాగుంటుంది. ఏపీలోని మొత్తం వ్యవసాయ భూమిలో 40శాతం విస్తీర్ణంలోనే అధిక దిగుబడులను ఇచ్చే వంగడాలతో సాగు చేస్తున్నారు. ప్రతి పంటలో కనీసం 80-90శాతం అధిక దిగుబడులను ఇచ్చే వంగడాలతోనే సాగు చేయాలి. పాతరకం విత్తనాన్ని పదేపదే వాడటం వల్ల దిగుబడులు తగ్గిపోతాయి. కొత్తరకం విత్తనాలతో వాటిని మార్పిడి చేసుకోవడం ముఖ్యం. ఆంధ్రప్రదేశ్ భూవిస్తీర్ణంలో ప్రస్తుతం 49శాతమే(199.04లక్షల ఎకరాలు) సాగవుతోంది. రాష్ట్రంలో సుమారు అయిదు వేల కిలోమీటర్ల పొడవున నదులు, 6.42లక్షల ఎకరాల్లో రిజర్వాయర్లు, 11లక్షల ఎకరాల్లో సరస్సులు, చిన్ననీటి వనరులు ఉన్నాయి. వీటన్నింటి ద్వారా 2023-24లో 80.79లక్షల ఎకరాలకే నీరు అందించారు. ఈ విస్తీర్ణంలో 50లక్షల ఎకరాలు ఆహార పంటల కిందే ఉండగా, అందులో సుమారు 20లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. మిగతా పంటలకు సాగునీటి కొరత ఉన్నట్లు అర్థమవుతోంది. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే అన్ని పంటలకూ అవసరమైన మేర నీరు అందించేలా చూడటం ముఖ్యం. భూసార పెంపునకు ఎరువులు తప్పనిసరి. కానీ, నాణ్యమైన ఎరువుల కోసం అన్నదాతలు తరచూ ఆందోళనలు చేపడుతున్నారు. ఈ పరిస్థితిని నివారించాలి. ప్రభుత్వం సన్నకారు రైతులకు పూర్తిగా సబ్సిడీపైనే ఎరువులను అందించాలి. ఇక్కడ ఒక విషయం. రసాయన ఎరువులను అధికంగా వాడటంవల్ల భూసారం దెబ్బతింటుంది. కాబట్టి, సేంద్రియ విధానాలను పాటించేలా రైతులను ప్రోత్సహించాలి.

విలువ జోడింపుతో ఎక్కువ రాబడి

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎలా ఉంటాయో ముందుగా తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రధాన వ్యవసాయ పంటల ముందస్తు ధరలను అంచనా వేయడానికి 'వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రం' పనిచేస్తోంది. ఇక్కడ అంచనా వేసిన ధరలు 90శాతం వరకు వాస్తవానికి దగ్గరగా ఉంటున్నాయి. రైతులు ఇలాంటి అంచనా ధరలపై అవగాహన పెంచుకుని భూసారానికీ, వాతావరణానికీ అనుకూలమైన పంటలను సాగు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడించడం ద్వారా అధిక ధరలను పొందేందుకు ప్రయత్నించాలి. వ్యవసాయ ఉత్పత్తులు సీజన్ల వారీగా అందుబాటులోకి వస్తాయి కానీ, వాటి వినియోగం ఏడాది పొడవునా ఉంటుంది. కాబట్టి, ఉత్పత్తులు 10-20శాతం పెరిగినప్పుడు, ధరలు 20శాతం కన్నా దిగువకు పడిపోయినప్పుడు ప్రభుత్వాలు పాత ధరలకే వాటిని కొనుగోలుచేసి నిల్వ ఉంచాలి. వాటిని తరువాతి కాలంలో సరఫరా చేయాలి. ఇందుకోసం ధరల స్థిరీకరణ నిధి అవసరం. అయితే, ఇది తాత్కాలిక నిల్వల కోసం ఉపయోగపడాలే తప్ప, తాత్కాలిక నిర్ణయాల మీద ఆధారపడకూడదు.

అపోహలను పారదోలాలి

అన్నదాతలకు వీలైనంతగా బ్యాంకుల నుంచి రుణాలు అందించడం ముఖ్యం. పెద్దసంఖ్యలో ఉన్న కౌలు రైతులకు సాయం అందజేతపైనా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి. ఇంకా సాగు రైతు గుర్తింపు కార్డుల పంపిణీని త్వరితగతం చేయాలి. వ్యవసాయ కూలీల సమస్య ఏటికేడు పెరిగిపోతోంది. పొలం పనులకు మనుషులు దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే సేద్యంలో యాంత్రీకరణకు ప్రాధాన్యమివ్వాలి. ప్రభుత్వాలు యంత్రాల కొనుగోలుపై రాయితీలు ఇస్తున్నా ఆశించిన ఫలితాలు రావడంలేదు. ఇందుకు ప్రధాన కారణం- ఆ యంత్రాలు తమ పొలాల్లో పనిచేస్తాయో లేదోనన్న అపోహ రైతుల్లో ఉండటం. ప్రభుత్వాలు ప్రతి మండలంలోనూ కొన్ని యంత్రాలను అద్దె ప్రాతిపదికన అందుబాటులో ఉంచాలి. ఒకసారి రైతు వాటిని వినియోగిస్తే, ఇక ఎప్పటికీ వాటిని వదరు. ఎందుకంటే యంత్రాల వల్ల సాగు వ్యయం 25-30శాతం తగ్గిపోతుంది. పైగా సకాలంలో పనులు పూర్తయి ప్రకృతి విపత్తుల నుంచి ఉత్పత్తులను కాపాడుకునే వీలుంటుంది. పంటల ప్రణాళికలను వాతావరణ, భూసార పరిస్థితులకు అనుగుణంగా రూపొందించాలి. అవి సాంకేతిక, ఆర్థిక అవరోధాలను అధిగమించేలా ఉండాలి. ఈ ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని గ్రామస్థాయి నుంచి సేకరించాలి. వాటిని ముందుగా గ్రామసభలో తీర్మానించి తరవాత మండల, జిల్లాస్థాయిల్లో క్రోడీకరించాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతుల నుంచి సూచనలూ సలహాలను స్వీకరించాలి. చివరిగా రాష్ట్రస్థాయి పథకాలను రచించాలి. అంతేగాని, రాష్ట్రస్థాయిలో ప్రణాళికలు రచించి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించడం సరికాదు. ఇలాంటి జాగ్రత్తలతో రూపొందించే పంట ప్రణాళికలే అధిక దిగుబడుల సాధనకు తోడ్పడతాయి.

# 'ముంబై' చెప్తున్నదేమిటి?!

ముంబై:'కుండపోతలతో వస్తున్నాం... కాచుకోండ'న్నట్టు హెచ్చరిస్తూ ప్రవేశించాయి నైరుతి రుతుపవనాలు. సోమవారం వేకువజామునే కళ్లు తెరిచిన ముంబై మహానగరవాసులు... వస్తూనే తడాఖా చూపించిన భారీ వర్షాన్ని చూసి బిత్తరపోయారు. సాధారణ సమయాల్లో గంభీరంగా, కళ్లు చెదిరేలా కనబడే మన నగరాలు చినుకు రాలితే ఎంత అల్లకల్లోలమవుతాయో మొన్నీ మధ్యే బెంగళూరు నగరం కూడా నిరూపించింది. మన్నూ మిన్నూ ఏకమైనట్టు ధారాపాతంగా రాత్రంతా కురియటంవల్ల 200 మిల్లీ మీటర్లు(ఎంఎం) మించిన వర్షపాతంతో ముంబై నగరం తాజాగా తడిసిముద్దయింది. ఆ నగరానికి ముందుగా జారీచేసిన 'యెల్లో అలెర్ట్'ను కాస్తా 'రెడ్ అలెర్ట్'గా సవరిస్తూ, ముంబైతోపాటు దాని ఇరుగుపొరుగునున్న జిల్లాల్లో సైతం పిడుగులతో, పెనుగాలులతో అత్యంత భారీ వర్షం ముంచుకు రాబోతున్నదని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. ముంబై పొరుగునున్న కొలాబాలో సోమవారం 295 ఎంఎం వర్షపాతం నమోదై, 107 ఏళ్లనాటి... అంటే 1918 నాటి రికార్డు 279.4 ఎంఎంను అధిగమించింది. ఇంకా కర్ణాటకలోని మంగళూరు నగరం, దక్షిణ కన్నడ జిల్లాలు సైతం భారీవర్షాలతో ఇక్కట్లుపడ్డాయి. కేరళలో ప్రవేశించిన రుతుపవనాలు పది రోజులకు మహారాష్ట్ర రావాల్సివుండగా కేవలం 24 గంటల్లో అక్కడికి లంఘించాయి. ముంబైకి ఆ మర్నాడే చెప్పాపెట్టకుండా వచ్చాయి.సరిగ్గా అయిదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వ ఎర్త్ సైన్స్ విభాగం ఒక ఆసక్తికర ప్రకటన చేసింది. ప్రతియేటా అంతక్రితంతో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతున్నాయన్నదే దాని సారాంశం. ఇలాంటి ప్రకటనలు మన పాలకుల్ని అప్రమత్తుల్ని చేయాలి. ఏటా నగరాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలి. వాటి వికేంద్రీకరణకు ప్రణాళికలు రూపొందించాలి. కానీ తరచు నడుంలోతు నీళ్లల్లో మునకలేస్తున్న నగరాలను చూస్తుంటే వారికంత శ్రద్ధ, తీరిక లేవన్న సంగతి తెలుస్తుంది. శతాబ్దం కిందట లేదా అంతకు చాలాముందు నుంచీ ప్రధాన నగరాలుగా వున్నవాటిపై ఎటూ శ్రద్ధ లేదు. కనీసం కొత్తగా నిర్మిస్తున్న నగరాలపైన అయినా ముందుచూపుతో వ్యవహరిద్దామన్న జ్ఞానం లేదు. నిరుడు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 9 వరకూ దశాబ్దకాలంలో ఎన్నడూ లేని విధంగా కుండపోత వర్షాలు విజయవాడ నగరంలో కొంత భాగాన్ని ముంచెత్తడంతోపాటు అమరావతిని కూడా వరదలు అస్తవ్యస్తం చేశాయి. దాని పరిధిలోని 29 గ్రామాల్లో 25 నిండా నీళ్లల్లో మునిగాయి. సాక్షాత్తూ సీఎం చంద్రబాబే అక్రమంగా వుంటున్న తన కరకట్ట నివాసాన్ని ఖాళీ చేయాల్సి వచ్చింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తదితర సంస్థలు మూతపడాల్సి వచ్చింది. లక్షలాదిమంది ప్రజలు సకాలంలో సాయం అందక ఇబ్బందులు పడ్డారు. విజయవాడలో 35 మంది మరణించారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం నియమించిన శివరామకృష్ణన్ కమిటీ చెప్పినా మొండి వైఖరితో అమరావతికి పూనుకోవటమే తప్పనుకుంటే ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని మళ్లీ పిలిచి అట్టహాసంగా సభ చేసి పనులు మొదలుపెట్టారు. అమరావతి ప్రాంత నేల స్వభావం తెలియకపోతే పోయింది... కనీసం కేంద్రీకృత నగరాల వల్ల కలిగే ముప్పును చూస్తూ కూడా వేలకోట్లు



కుమ్మరిస్తున్నారంటే ఏమనుకోవాలి?'ప్రకృతి వైపరీత్యాలు నిజమైన అర్థంలో ప్రకృతి కల్పిస్తున్న వైపరీత్యాలు కాదు. అవి మనిషి రూపొందించే విధానాల వైఫల్యం' అంటాడు అమెరికన్ దౌత్య నిపుణుడు జాన్ బోల్టన్. కుంభవృష్టి కురిసినా దాన్నంతటినీ ఇముడ్చుకోగల చెరువులూ, వాగులూ, వంకలూ దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ వున్నాయి. వాటిల్లో కొన్ని సహజసిద్ధమైనవీ, కొన్ని మన పూర్వీకులు ఎంతో ముందు చూపుతో నిర్మించినవీ. కానీ చేజేతులా మనమే వాటి పీకనొక్కుతున్నాం. ఇష్టానుసారం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నా కళ్లుమూసుకుంటున్నాం. హైదరాబాద్‌లోని కంచె గచ్చిబౌలి భూముల్లో బుల్‌డోజర్లు దింపి ప్రకృతి సంపద నాశనం చేస్తున్నారని ఆవేదన చెందిన ప్రధానే, ఆ తర్వాత కొద్దిరోజులకే వేలాది ఎకరాల పంట భూముల్ని మాయం చేసే అమరావతికి రెండోసారి శంకుస్థాపన చేశారు. తమ కూటమి ప్రభుత్వమైతే ఒక లెక్క... వేరే పార్టీ ప్రభుత్వమైతే ఒక లెక్క! నిర్దిష్టమైన విధానాల్లేకుండా 'ఏ రోటి కాడ ఆ పాట'న్నట్టు ప్రవర్తించే పాలకుల వల్లే వైపరీత్యాలు ముంచుకొస్తున్నాయి. వీటిని నివారించటం మానవ మాత్రులకు సాధ్యం కాకపోవచ్చు. కానీ కాస్త తెలివితో వ్యవహరిస్తే వాటివల్ల కలిగే నష్టాలను కనిష్ఠ స్థాయికి తీసుకురావొచ్చు. కారణాలేమైనా వాతావరణం గతంలో మాదిరి లేదు. మన విధ్వంసకర ఆచరణతో దాన్ని మరింత క్షీణింపజేస్తున్నాం. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణగానీ, వికేంద్రీకరణగానీ లేకపోవటంతో నగరాలు కిటకిటలాడుతున్నాయి. నగరాల్లోనే ఉపాధి అవకాశాలుండటంతో గ్రామీణ ప్రాంత ప్రజలు అక్కడికే క్యూ కడుతున్నారు. పెరిగిన జనాభాకు తగినట్టు డ్రయినేజీ వ్యవస్థ లేకపోవటంతో చిన్నపాటి వర్షానికే నగరాలు నరకాలుగా మారుతున్నాయి. ఈసారి వర్షరుతువు ఎలా వుండబోతున్నదో ముంబై నగరాన్ని ముంచెత్తిన వాన నిరూపించింది. సహాయ సిబ్బందిని అందుబాటులో వుంచటంతో సహా పలు ముందస్తు చర్యలు తీసుకోవటం మినహా ఈ ఏడాది ఎటూ ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. కనీసం రాబోయేకాలంలోనైనా అమల్లోవున్న విధానాలను సమీక్షించుకుని మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రణాళికాబద్ధమైన పథకాలు రూపొందించి అమలుచేసి, వికేంద్రీకరణపై దృష్టిసారిస్తే చాలావరకూ సమస్యలు పరిష్కారమవుతాయి.

# గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

హైదరాబాద్, తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటీఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు-పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# గ్రీన్ ఫీల్డ్లో.. స్మాల్ బ్రేక్



జంగారెడ్డి గూడెం:తెలంగాణ, ఏపీ మధ్య అనుసంధానంలో ఓ మార్గం ఇంకా వెనుకబడి ఉంది. ఈ దారిలో ఇప్పటికీ ఇరుకుమలుపులన్నీ మృత్యు మార్గాలుగా మారి ఎందరినో బలి తీసుకున్నాయి. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే 365 బీజీ రోడ్డు నిర్మాణం చేపట్టి మూడేళ్లు గడిచాయి. ఇప్పుడే తాజాగా వాహనాల రాకపోకలకు సర్వ సన్నద్ధం అవుతోంది. కానీ. భూ సేకరణలో జాప్యం, అధిక వర్షాలతో నిర్మాణ పనులకు బ్రేక్ పడుతూనే ఉంది.తెలంగాణలోని ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ రహదారి మిగతా వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చని పొలాల మధ్యలోంచి, ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ -విశాఖ మధ్య విజయవాడ వెళ్లకుండానే రయ్ రయ్ మంటూ దూసుకెళ్లవచ్చు.దూరం తగ్గితే.. జల్దీ జర్నీహైదరాబాద్ నుంచి విశాఖ మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గించడానికి మూడేళ్ల కిందట ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు.ఖమ్మం జిల్లా -తల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన్కు రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరంలో నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే -365 బీజీ పచ్చని పొలాల మధ్య నిర్మిస్తున్నారు. సుమారు రూ. 4,609 కోట్లతో నిర్మించే ఈ రోడ్డుకు 31 గ్రామాల్లో 19 96 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం సేకరించింది.గ్రీన్‌ఫీల్డ్ రోడ్డులో నాలుగు టోల్ ప్లాజాలు..ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ - విశాఖ మధ్య దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు.హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు 12 గంటలపాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాలి. ఇక విజయవాడలో జాతీయ రహదారుల్లో మహా రద్దీ తప్పదు. గంటల కొద్దీ ఆలస్యం పీడిస్తుంది. నిజానికి హైదరాబాద్ టూ విశాఖ 12గంటల జర్నీ.. కానీ, విజయవాడలోనే మరో రెండు మూడు గంటల జాప్యం తప్పటం లేదు. ఈ స్థితిలో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లకుండానే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వేలో సుమారు 125 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు.నాలుగు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ జాతీయ రహదారి 162 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 చోట్ల మాత్రమే ఈ రోడ్డులో ప్రవేశించడానికి వీలుంది. తెలంగాణాలోని ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, ఏపీలో తిరువూరు, జంగారెడ్డిగూడెం, గురవాయిగూడెం, దేవరపల్లి వద్ద మాత్రమే ఈ రహదారిపైకి రావడానికి అనుసంధాన రహదారులు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో నాలుగు చోట్ల టోల్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.ఇక్కడే తిరకాసు తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 56.7 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించింది. దీన్ని రెండు ప్రాజెక్టులుగా చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి కావాలి. మొదటి ప్రాజెక్టులో 90శాతం పనులు పూర్తి కాగా, రెండో ప్రాజెక్టులో 70శాతం మాత్రమే జరిగింది. ఇంకా మూడు కిలోమీటర్ల మేర అసలు రహదారి పనులు ప్రారంభమే కాలేదు. భూ సేకరణ అంశం కొలిక్కి రాకపోవడంతో మూడు కిలోమీటర్లు పనులు నిలిచిపోయాయి. ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం రాజవరం వద్ద సుమారు మూడు కిలోమీటర్ల మేర భూ సమస్య కోర్టు పెండింగ్‌లో ఉంది. కోర్టులోనే రాజీ యత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.ఇదే రూట్‌లో రైల్వే వచ్చేస్తోంది..ఏడు దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు సహా.. ప్రతిపాదనలోని భద్రాచలం రోడ్డు.. కొవ్వూరు రైల్వే లైన్ ప్రస్తుతం తెరమీదకు వచ్చింది. గ్రీన్ ఫీల్డ్ హైవే రూట్ వెంబడే భూ సేకరణకు కేంద్రం సిద్ధపడినట్టు సమాచారం. ఇప్పటికే భద్రాచలం నుంచి సత్తుపల్లి వరకు కోల్ రవాణా కోసం రైల్వే లైన్ వేశారు. ఇక సత్తుపల్లి నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే పక్క నుంచి రూట్ మ్యాప్ సిద్ధం అయ్యిందని విశ్వాసనీయ సమాచారం.చింతలపూడి సమీపంలోని ఎర్ర గుంటపల్లి వద్ద కోల్ మైన్స్ గుర్తించి సర్వే చేశారు. జంగారెడ్డిగూడెం సమీపం మర్లగూడెం ఫారెస్ట్ భూముల్లో బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. ఈ మార్గంలో రైల్వే రూట్ వేస్తే గిరిజన ప్రాంతం అభివృద్ధితో పాటు బొగ్గు రవాణాకు మార్గం సుగమం అవుతుంది.

ఫంద్రాగస్టుకు అంతా సిద్ధం?

కాగా, ఈ రూట్‌లో ఇప్పటికే మూడు సార్లు సర్వే చేసి రైలు లైన్‌తో లాభదాయకం అని గుర్తించారు. సరకు రవాణా సులభం.. హైదరాబాద్ నుంచి వైజాగ్ వైపు ప్రయాణ దూరం తగ్గుతుంది. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవేపై జర్నీకి గ్రీన్ సిగ్నల్ వస్తుంది. ఇక.. భూ సేకరణ విషయంలో రెండు రాష్ట్రాల్లో తలెత్తిన వివాదాలు కొలిక్కి రావడానికి సమయం పట్టింది. ఇందువల్ల గత డిసెంబర్ నాటికే వినియోగంలోకి రావాల్సిన రోడ్డు దాదాపు ఏడాది ఆలస్యంగా అగస్ట్ 15 నాటికీ సిద్ధం అవుతుందని భావిస్తున్నారు.

# పాక్‌కు గూఢచర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

న్యూఢిల్లీ,పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఏ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18

# ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

చెన్నై,ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతికి అది ఎంతగానో దోహద పడుతుందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అనే సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్ధుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు ఇచ్చిన ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను స్టాలిన్ వ్యతిరేకించడం వింతగా ఉందన్నారు. అత్తగారు పగలగొడితే, అది మట్టి కుండ.. 'కోడలు పగలగొడితే బంగారు కుండ' అన్నట్లు-గా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు. ప్రతిపక్ష పార్టీలు ఓడిపోతే, ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెడుతుంటారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తెలంగాణ మాజీ గవర్నర్, 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ తమిళసై సౌందర రాజన్ నేతృత్వంలో ఈ సెమినార్ ఏర్పా-టైంది.

# అమెరికాకు అమ్మేస్తున్నాడు..

ఢాకా,బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా, తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్‌పై విరుచుకుపడ్డారు. ఆయన బంగ్లాదేశ్‌ని అమెరికాకు అమ్మేస్తున్నారని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.డిసెంబర్ నెలలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని సైన్యం పిలుపునిచ్చిన తర్వాత, తాను రాజీనామా చేస్తానని యూనస్ బెదిరించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.మహ్మద్ యూనస్ తీవ్రవాద గ్రూపుల మద్దతుతో పరిపాలన చేస్తున్నారని షేక్ హసీనా ఆరోపించారు. ఇటీవల తన పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. దీనిని రాజ్యాంగ విరుద్ధమని అభివర్ణించారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, తన తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ గుర్తు చేసుకుంటూ.. సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని అమెరికాకు ఇవ్వడానికి నిరాకరించినందుకు ఆయన హత్యకు గురయ్యారని చెప్పారు. "అమెరికా సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని కోరుకున్నప్పుడు, నా తండ్రి అంగీకరించలేదు. ఆయన తన ప్రాణాలను అర్పించాల్సి వచ్చింది. నాకు అలాంటి విధి వచ్చింది. ఎందుకంటే అధికారంలో ఉండటానికి దేశాన్ని అమ్మేయాలనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు" అని ఆమె ఫేస్‌బుక్ పోస్టులో చెప్పింది."ఈ దేశ ప్రజలు జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పిలుపునకు స్పందించి, ఆయుధాలు చేపట్టి పోరాడి, మూడు మిలియన్ల మందిని విడిపించడానికి తమ ప్రాణాలను అర్పించిన దేశం ఇది. ఆ దేశ నేలలో ఒక్క అంగుళం కూడా ఎవరికీ వదులుకోవాలనే ఉద్దేశ్యం ఎవరికీ ఉండదు. కానీ ఈ రోజు ఎంత దురదృష్టం. అలాంటి వ్యక్తి(యూనస్) అధికారంలోకి వచ్చాడు, మొత్తం దేశ ప్రజలచే పూర్తిగా ప్రేమించబడే వ్యక్తి,

## చురుకుగా కదులుతున్న నైరుతి

హైదరాబాద్,నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొన్నది. ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నట్టు వివరించింది. దీంతో రెండ్రోజులపాటు– రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు–, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉ ండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతం లో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు–, సముద్ర తీరం వెంబడి గంటకు 40–50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.

## మహానాడును విజయవంతంచేయాలి

కడప,కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రైల్వేకోడూరు ఇనచార్జ్, కుడా ఛైర్మన ముక్కా రూపానందరెడ్డి పిలుపునిచ్చారు. కడపలో మహానాడు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడు ఏర్పాట్లు– చివరి దశకు చే రుకున్నాయన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి మహానాడుకు పదివేల మంది కార్యకర్తలు తరలి వెళ్లేలా ప్రణాళిక రూపొందించామన్నారు. కడపలో జరిగే టీడీపీ మహానాడును విజయవంతం చేయడంతోపా టు– కడప సత్తాచాటాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.జయనాగేశ్వరరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు.మహానాడుకు జనసమీకరణలో పాటు– టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను చైతన్య పరచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీ కడపలో జరుగబోయే మహానాడును సుమారు వెయ్యి వాహనాల్లో 25 వేల మంది జనసమీకరణతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మహానాడు సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, ఉమ్మడి కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ చైర్మన ఎర్రగుండ్ల జయప్రకాశ్, రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు కట్టాబాలాజీనాయుడు, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దుద్యాల అనితదీప్తి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 107 సంవత్సరాల రికార్డు బ్రేక్

ముంబై,ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచి కొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లు–గా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు– వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు– ప్రాంతాలతో పాటు– రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు– వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.

## సోషల్ మీడియా పోస్ట్ చిచ్చు..

పాట్నా:బీహార్ ఎన్నికల వేళ లాలూ కుటుంబంలో కలహాలు బయటపడ్డాయి. ఒక సోషల్ మీడియా పోస్ట్ చిచ్చు రాజేసింది. కన్న కొడుకునే పార్టీ నుంచి బహిష్కరించారు తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్. కొడుకు తేజ్ ప్రతాప్ సింగ్ ను పార్టీ నుంచి బహిష్కరించారు లాలూ ప్రసాద్ యాదవ్. ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ సింగ్ ను ఆరేళ్ల పాటు బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నుంచే కాదు తేజ్ ప్రతాప్ సింగ్ ను కుటుంబం నుంచి కూడా బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు లాలూ. తేజ్ ప్రతాప్ యాదవ్ బాధ్యత లేకుండా ప్రవర్తించాడని మండిపడ్డారు లాలూ ప్రసాద్ యాదవ్.తన పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు ఆయన తండ్రి, రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. తన కొడుకు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు.. సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న పోరాటాన్ని బలహీనపరుస్తున్నాయని లాలూ వాపోయారు. తేజ్ ప్రతాప్ ప్రవర్తన కుటుంబ విలువలు, సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని సీరియస్ అయ్యారు. ఈ కారణాలతో అతడిపై వేటు వేసినట్లు వివరించారు. ఇకపై తేజ్ ప్రతాప్‌కు ఆర్జేడీ పార్టీలో, తమ కుటుంబంలో స్థానం లేదని స్పష్టం చేశారు లాలూ ప్రసాద్ యాదవ్.

అసలేం జరిగిందంటే..

తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానంటూ ఫేస్ బుక్ లో తేజ్ ప్రతాప్ యాదవ్ పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. దాంతో లాలూ ఈ చర్యలు తీసుకున్నారు. శనివారం తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో మహిళతో ఉన్న ఫొటో పెట్టారు. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై రచ్చ జరిగింది. ఆ వెంటనే తేజ్ వివరణ ఇవ్వాల్సి వచ్చింది. తన సోషల్ మీడియాను ఎవరో హ్యాక్ చేశారని ఆయన తెలిపారు. తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఎవరో ఇలాంటి పోస్ట్ చేశారని ఆరోపించారు. ఆ ఫొటో సైతం ఎడిట్ చేసిందన్నారు. కానీ, జరగాల్సిన నష్టం జరిగిపోయింది. తేజ్ ప్రతాప్ యాదవ్ పై వేటు పడింది.”నా పెద్ద కొడుకు చేస్తున్న పనులు.. మా కుటుంబ విలువలకు అనుగుణంగా లేవు. ప్రస్తుత పరిస్థితుల్లో నేను అతడిని పార్టీ నుండి, కుటుంబం నుండి తొలగిస్తున్నా. ఇక నుండి, అతనికి పార్టీ, కుటుంబంలో ఎటువంటి

# ఊరిస్తున్న విస్తరణ విస్తరి...

హైదరాబాద్,మరొక్కమారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ తెరమీదికి వచ్చింది. గత ఏడాదిన్నరగా అదిగో ఇదిగో అంటూ ఆశావాహ ఎమ్మెల్యేలను ఊరిస్తూ ఉన్న విస్తరణ వారం రోజుల్లో ఖరారు కానున్నదని ఢిల్లీ వర్గాల భోగట్టా. జూన్ రెండు (2025) తెలంగాణ రాష్ట్రవతరణ నాటికి పాత పది జిల్లాలకు మంత్రి పదవులు వస్తాయా? అనేది వేచి చూడాలి. గతంలో గవర్నర్‌తో మంత్రుల ప్రమాణ స్వీకారానికి ముహూర్తాలు కూడా ఖరారు అయి అర్థాంతరంగా రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో మంత్రుల కొలువులపై మరింత ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఢిల్లీలో మంతనాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కె.సి.వేణుగోపాల్‌తో ఒక దఫా చర్చలు ముగిశాయి. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు పాత పది జిల్లాలు, సామాజిక వర్గాల సమతుల్యతతో కార్యవర్గం ఏర్పాటు కానున్నది. అయితే దీనిపై పార్టీ నాయకులే పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ వ్యవహారం స్థానిక సంస్థల ఎన్నికల వరకు అందరినీ ఇట్లా ఊరిస్తూనే ఉంటది. అయితే అందరి దృష్టి మాత్రం మంత్రివర్గ విస్తరణపైనే ఉన్నది.రాష్ట్ర కేబినెట్‌లో ప్రస్తుతం ఐదు ఖాళీలున్నాయి. ఇందులో ముస్లింలకు సంబంధించి ఒక ఖాళీ అట్లాగే ఉంచి మిగతా నాలుగు పదవులను భర్తీ చేస్తారని ప్రచా రం జరుగుతుంది. కామారెడ్డి సీటును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోసం త్యాగం చేసిన షబ్బీర్ అలీ తనకు మంత్రి మండలిలో స్థానం కావాలని కోరుకుంటున్నారు. అయితే ఎమ్మెల్యేగా ఓడిపోయిన వారిని కేబినెట్ లోకి తీసుకోకూడదని కాంగ్రెస్ విధానపరమైన నిర్ణయం తీసుకోవడంతో ఆయనకిప్పుడు పదవి వచ్చే అవకాశం లేదు. అట్లాగే ఎమ్మెల్సీగా నామినేట్ అయిన ఆమిర్ అలీఖాన్‌కి పదవి ఇచ్చినట్లయితే హైదరాబాద్ కు ప్రాతినిధ్యం దక్కినట్లవుతుంది గానీ ఆయన అభ్యర్తిత్వం పట్ల పార్టీలో ఏకాభిప్రాయం లేదు. మీదు మిక్కిలి ఆ పదవి మీద కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్న ది. ముస్లిం అభ్యర్థికి కచ్చితంగా ఇవ్వాలనుకుంటే తన మిత్రుడు ఫహీమ్ ఖురేషీని మంత్రిగా చేయాలని రేవంత్ రెడ్డి కోరుకుంటారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో 73 ఏండ్లలో (1952లో బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం మొదలు) మొట్టమొదటిసారిగా ముస్లిం మంత్రి లేకుండా 18 నెలలు గడిచిపోయాయి. అయినా ఆ వర్గం నుంచి బలమైన ఒత్తిడి కానీ, ఉ ద్యమం గానీ లేక పోవడంతో రాష్ట్ర, కేంద్ర నాయకులంతా వారిని ‘లైట్’ తీసుకుంటున్నారు.మొత్తం నాలుగు మంత్రిపదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలకు ఒక్కొక్క మంత్రి పదవి ఇవ్వాలని సూత్రప్రాయంగా నిర్ణయం జరిగిందని వినికిడి. అయితే ఎలిమినేషన్ ప్రాసెస్లో ఎవరు వెనక్కి పోతారో తెలియదు. మహిళా/బీసీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని విజయశాంతి ఢిల్లీ పెద్దలతో మంతనాలు చేస్తున్నది. అనూహ్యంగా ఎమ్మెల్సీగా ఎంపికైన విజయశాంతిది తెలంగాణ కాదు, ఆమె బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కూడా కాదు అని వి.ప్రకాశ్ లాంటి రాజకీయ విశ్లేషకులు విడమరిచి చెబుతున్నా రు. ఈ పరిస్థితుల్లో ఆమెకు మంత్రి పదవి ఇస్తారా? అనేది సందేహమే! అయితే కాంగ్రెస్లో ఏదైనా సాధ్యమే అనేది జగమెరిగిన సత్యం. ‘తల్లి తెలంగాణ’ పార్టీ పెట్టి కొట్లాడినప్పటికీ ఆమెను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారెవరూ ఆమోదిస్తలేరు.ఇక బీసీల విషయానికి వస్తే రెండు ప్రధాన సామాజిక వర్గాలు ఒక్క మంత్రి పదవి కోసం శాయ శక్తులా కృషి చేస్తున్నాయి. మున్నూరు కాపు సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా గత యాభై ఏండ్లలో ఏ మంత్రి వర్గమూ ఏర్పడలేదు. కానీ ఆ మార్పు రేవంత్ రెడ్డికే సాధ్యమయింది. జి.రాజారామ్, ఎ.మదన్ మోహన్‌లు మున్నూరు కాపుల తరపున రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత సైతం గంగుల కమలాకర్ మంత్రివర్గంలో స్థానం సంపాదించుకున్నారు. అయితే ఇప్పుడు అదే ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడ నుంచి మూడో ప్రయత్నంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్ పోటీలో ఉ న్నారు. అందుకే ఆయన అవసరమున్నా లేకున్నా అవాకులు చవాకులు పేలుతూ మీడియాలో నానుతూ ఉన్నారు. అట్లా గాకుండా కన్స్ట్రక్టివ్‌గా మీడియా మేనేజ్‌మెంట్, నాయకులతో సమన్వయం సాధించినట్లయితే అవకాశాలు ఇంకా మెండుగా ఉండేవి. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో ప్రభావశీలంగా ఉన్నటువంటి ఈ సామాజిక వర్గం మొన్నటి కులగణనలో తమ జనాభాని తక్కువ చేసి చూపించిందని అందరికన్నా ఎక్కువగా రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించింది. అగ్గికి ఆజ్యం తోడయినట్లు మంత్రి పదవికి గట్టి పోటీదారు అయిన తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి లోపాయికారిగా కాంగ్రెస్లోని రెడ్లు బయటికి పంపించారనే ప్రచారం జరుగుతూ ఉన్నది. ఇట్లా మున్నూరు కాపు వర్గం గుర్రుగా ఉన్నది.తెలంగాణలో పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు



కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీల కన్నా తక్కువ సీట్లను కేటాయించింది. ఆ తక్కువలో మల్లికార్జున ఖర్గే ఆశీస్సులతో మక్తల్ సీటు సాధించుకున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి కూడా మంత్రి పదవి రేసులో ఉ న్నారు. గతంలో ఒకసారి రేవంత్ రెడ్డి ముదిరాజ్‌లకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఏ రాజకీయ నాయకుడయినా హామీలను అవసరానుగుణంగానే ఇస్తాడు. దాన్ని సాధించుకోవడానికి ఆయా బాధిత సామాజికవర్గాల నుంచి నిరంతరం ఒత్తిడి, ఉద్యమాలు, ఇంటలెక్చువల్ నరేషన్ ప్రచారంలో పెట్టాల్సి ఉంటుంది. ఒకవైపు రాజకీయంగా అన్ని స్థాయిల్లో ఒత్తిడి పెంచుతూనే, జరిగిన అన్యాయాలపై మేర మీరని ఉద్యమాలు చేయాలి. అంతేగాదు మీడియాలో, మౌత్ టాక్‌లో తమ గురించి మంచిని మందిలో ప్రచారం చేయించగలగాలి. కానీ బీసీల్లోని మెజారిటీ వర్గాలు మంచిని చెవిలో, చెడుని మైక్‌లో చెబుతుంటా యి. దీనికి వ్యతిరేకంగా పని జరగాల్సిన అవసర మున్నది. ఒకానొక సందర్భంలో శ్రీహరి తన జిల్లాకే చెందిన ముఖ్యమంత్రిని సైతం ధిక్కరిస్తూ మాట్లాడిం డు. జనరల్‌గా ఈ ధిక్కరణ పదవులు తేవాలి. కానీ రెడ్ల ఆధిపత్యంలో ఇట్లాంటి ధిక్కారాలు పదవులకు గండి పెడుతాయి. వీటిని అధిగమించడానికి తమ సామాజిక వర్గంలోనైనా 99శాతం మద్దతు కూడగట్ట గలగాలి. ఆ పని శ్రీహరి ఇప్పటికైనా గ్రాస్ రూట్ నుంచి చేసుకుంటూ రావాల్సిన అవసరమున్నది.నిజానికి 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని అసలు ఎన్నికలే జరపకుండా వెనక్కి పోయిన రేవంత్ రెడ్డి పదవుల్లో సింహ భాగం తమ సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారు. మొన్నటికి మొన్న సమాచార హక్కు కమిషన్‌లో ఒక్కరంటే ఒక్క బీసీకి కూడా స్థానం దక్కలేదు. ఇట్లా అన్యాయం జరిగినప్పుడు కనీసం అంతర్గత వేదికల మీదనైనా ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడాలి. నిరసన వ్యక్తంజేయాలి. అది ఎక్కడా జరిగినట్టు కానరాలేదు. ఇక ఎస్సీ వర్గం నుంచి ఇప్పటికే డిప్యూటి ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు. అదే సామాజిక వర్గం నుంచి జి.వివేక్ తనకు మంత్రి పదవి హామీ పడిన ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి పెంచుతున్నారు. కాంగ్రెస్ తరపున మాట్లాడే ఏకైక మీడియాగా ఉన్నటువంటి వివేక్‌తో గొడవ పడడానికి కేంద్ర నాయకులు సిద్ధంగా లేరు. అయితే ఇదే సమయంలో మాదిగలకు ఒక మంత్రి పదవి కచ్చితంగా ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నాయకులు తమదైన మార్గాల ద్వారా ఒత్తిడి పెడుతున్నారు.ఎస్టీల్లో బాలు నాయక్ లాంటి లంబాడ నాయకులు పోటీలో ముందు వరుసలో ఉన్నారు. ఆదివాసీల తరపున సీతక్కకు మంత్రి పదవి దక్కడంతో గిరిజనుల ప్రతినిధిగా తమకు మంత్రి పదవిలో భాగస్వామ్యం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అయితే ఢిల్లీ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డికి మంత్రి పదవి హామీ ఇస్తుందనే ప్రచారం జరుగుతూ ఉ న్నది. అదే నిజమైతే ఇప్పటికే ఇద్దరు మంత్రులున్న నల్లగొండకు మరో రెండు పదవులు దక్కుతాయా? లేదా? అనేది కాలమే తేలుస్తుంది. జానారెడ్డి అడ్డం పడి తన మంత్రి పదవిని అడ్డుకున్నాడని రాజగోపాలరెడ్డి బహిరంగంగానే విమర్శ పెట్టిండ్రు. అయితే ఇప్పుడు ప్రాతినిధ్యం లేని నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డికి పదవి ఇవ్వా లనే డిమాండ్ కూడా గట్టిగా వినబడుతున్నది. జానా రెడ్డి జోక్యంతో రంగారెడ్డి జిల్లా ‘రెడ్డి’కి మంత్రి పదవి దక్కుతుందా అనేది కూడా చర్చనీయాం శంగా ఉన్నది.నిజానికి ఓసీ సామాజిక వర్గంలో వెలమల నుంచి రెండో పదవి తనకు దక్కాలని అంతేగాకుండా ఉమ్మడి ఆదిలాబాద్‌కు మంత్రివర్గంలో ప్రాతినిధ్యమూ కల్పించి నట్లవుతుందని ప్రేమ్‌సాగర్ రావు తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే ఒకరిద్దరిని ప్రస్తుత మంత్రి వర్గము నుంచి తొలగించి కొత్తవారికి అవకాశం కల్పిస్తారనే ప్రచారమూ జరుగుతున్నది. అయితే అది కాంగ్రెస్కు మరింత తలనొప్పిగా మారనుంది. మంత్రి వర్గం నుంచి తొలగించిన

## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

హైదరాబాద్,హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు– నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు– మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు– , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్టర్న్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

హైదరాబాద్,రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ న్నట్లు– వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు

విజయవాడ,దివ్యాంగుల ఆవేదనను ఆలకించి ఆపై సత్వరం స్పందించి మూడు చక్రాల సైకిలును అందజేసి జీవిత మార్గాని జిల్లా యంత్రాంగం కి బాటవేసింది.. ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక దివ్యాంగుల జీవన మార్గానికి బాటలు వేసింది. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఒక కార్యక్రమాన్ని ముగించుకొని పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో దివ్యాంగుణ్ని చూసి చలించి అతని వద్దకు వెళ్లి అర్జీని స్వీకరించి అదేరోజు బాధితునికి మూడు చక్రాల సైకిల్‌ను అందించారు. ఈ వార్తా కథనాన్ని చూసి అదే పరిస్థితిలో ఉన్న మరికొందరు తమకు కూడా న్యాయం జరుగుతుందనే ఆశతో మే 12వ తేదీన జరిగిన కార్యక్రమంలో నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన సింహాద్రి క్షీరవర్ధి, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్‌లు తాము నిరుపేద కుటుంబాలకు చెందినవారమని ఎలాంటి జీవనాధారం లేదని, నడవలేని స్థితిలో ఉన్న తమకు మూడు చక్రాల సైకిళ్లను అందజేసి ఆదుకోవాలని తద్వారా ఏదో ఒక జీవన మార్గాన్ని వెతుక్కుంటామని అర్జీలను సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం దివ్యాంగుల అర్హతలను పరిశీలించి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను సమకూర్చారు. జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల సహాయంతో సోమవారం కలెక్టరేట్‌లో ఇద్దరు దివ్యాంగులకు –ట్రైసైకిళ్లను అందించారు. అతి తక్కువ సమయంలో తమకు ఉచితంగా వాహనాలు అందజేయడంపై లబ్ధిదారులు

# ప్రధాని నోట మెచ్చుకోళ్లు రాని సందర్భాలు



న్యూఢిల్లీ,వివిధ అంతర్జాతీయ వేదికలపై కీర్తిప్రతిష్టలందుకున్న వారిని సాధారణంగా ప్రధాని నరేంద్ర మోడీప్రశంసిస్తూ ఉంటారు. అయితే ఇటువంటి అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలందుకున్న కొందరు భారతీయుల విషయంలో మాత్రం మోడీ మౌనముద్ర దాల్చటం విశేషం.భాను ముష్తాక్ తాజాగా అంతర్జాతీయ బుకర్ ప్రైజు అందుకున్న భారతీయ మహిళ. హృదయ దీపాలు అన్న కథా సంకలన అనువాదానికి ముష్తాక్ ఈ అవార్డు అందుకున్నారు. కానీ ఆమెను ప్రశంసించేందుకు మోడీ నోరు పెగల్లేదు. ఇంకా ఇటువంటి సందర్భాలు కనీసం రెండు ఉన్నాయి.క్రీడలు, విజ్ఞానశాస్త్రం ఇతర రంగాల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన వారిని ప్రశంసిస్తూ ట్విట్టర్‌లో పోస్టు చేయటమో, లేదా క్రీడా మైదానంలోకి దిగి వారితో చెట్టాపట్టాలేసుకుని నడవడమో జరుగుతూ ఉండేది. కానీ ఈ ప్రత్యేక సందర్భాల్లో మాత్రం మోడీ వైపు నుండి అటువంటి స్పందన రాలేదు. కొద్దిమంది విషయంలో మాత్రమే మోడీ ఈరకమైన మౌనముద్ర పాటిస్తున్నారు. బహుశా ఆ అవార్డు గ్రహీతలకున్న రాజకీయ దృక్పథం కానీ, లేదా వారు కృషి చేయటానికి ఎంచుకున్న రంగం కానీ, అప్పుడప్పుడూ ఈ విశిష్ట వ్యక్తులు ఆధిపత్య రాజకీయాలను, మతోన్మాద రాజకీయాలను విమర్శించటం కానీ, లేదా సామాజికి భౌగోళిక రాజకీయ బహుళత్వానికి కట్టుబడి ఉన్నామని చెప్పటం కానీ కారణం అయి ఉండొచ్చు.

రవిశ్ కుమార్ 2019 మెగస్సెసె అవార్డు గ్రహీత

మెగస్సెసె ఆసియా దేశాల వరకూ నోబెల్ బహుమతితో సమానం. అటువంటి అవార్డు 2019 సంవత్సరానికి గాను హిందీ జర్నలిస్టు రవీశ్ కుమార్‌ను వరించింది. దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలందుకున్న రవీశ్‌ను ప్రశంసించటానికి మాత్రం మనసొప్పలేదు.

బెడవాడ విల్సన్, టి ఎం కృష్ణ 2016 రామన్

పారిశుధ్య కార్మికుల ఉద్యమ నిర్మాత బెజవాడ విల్సన్, ప్రముఖ కర్ణాటిక్ సంగీత విద్వాంసులు టిఎం కృష్ణలు సంయుక్తంగా 2016కు గాను రామన్ మెగస్సెసె అవార్డు గెల్చుకున్నారు. వీరిద్దరినీ ప్రపంచవ్యాప్తంగా ప్రముఖులు ప్రశంసించినా మోడీ మాత్రం పల్లెత్తు ప్రశంస చేయలేకపోయారు. బెడవాడ విల్సన్ నిర్మించిన ఉద్యమం పారిశుధ్య కార్మికుల ఉద్యమం. దేశంలో ప్రతి ఇల్లూ పరిశుభ్రంగా ఉండాలన్న విల్సన్ నినాదాం స్వచ్ఛభారత్ అన్న మోడీ నినాదానికి మధ్య వ్యత్యాస మేమీ లేదు. అయినా ప్రధాని మాత్రం విల్సన్ కృషిని గుర్తించటానికి సిద్ధం కాలేదు.

గీతాంజలి శ్రీ 2022 బుకర్ ప్రైజు గ్రహీత

హిందూ నవలా రచయిత గీతాంజలి శ్రీ 2022లో బుకర్ ప్రైజు అందుకున్న తొలి హిందీ రచయిత. గీతాంజలి శ్రీ బుకర్ ప్రైజు అందుకున్న తొలి ఆసియా దేశాల భాషా రచయిత్రి. హిందీ భాష గురించి ఎంతగానో గొప్పలు చెప్పుకునే మోడీగారు హిందీ భాషా రచనకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చినా ప్రశంసించేందుకు మోడీకి మనసొప్పలేదు. ఈ రచన భారతదేశానికి చెందిన హిందు మహిళ, పాకిస్తాన్‌కు చెందిన ముస్లిం వ్యక్తిని ప్రేమించే కథనంతో ఉన్న ఈ ఇసుక సమాధి నవల భాషా, ప్రాంతీయ బహుళత్వాన్ని, మిశ్రమత్వానికి ప్రాతినిధ్యం వహించే నవల.

బాను ముష్తాక్ 2025 బుకర్ ప్రైజ్ గ్రహీత

కన్నడ భాషలో బాను ముష్తాక్ రాసిన ఆరు కథల సంకలనానికి 2025 సంవత్సరానికి గాను బుకర్ ప్రైజ్ వరించింది. రచన హృదయ దీపాలు. ఇప్పటి వరకూ ముష్తాక్‌ను ప్రధాని మోడీ ప్రశంసించినట్లు సమాచారం లేదు. దేశంలో హిందీ ప్రభావం గురించి తీవ్రమైన చర్చ, అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో దక్షిణాది భాషకు అంతర్జాతీయ గుర్తింపు దక్కటం, అందులోనూ ప్రాంతీయ భాషా పరమైన సాంస్కృతిక, లైంగిక, కుల అణచివేతలు వంటి అనేక అంశాలను సృజించిన ఈ కథలకు అంతర్జాతీయ గుర్తింపు రావడాన్ని మోడీ ప్రశంసించలేకపోవటం ఆయన ప్రాతినిధ్యం వహించే ఆధిపత్య రాజకీయాల స్వభావాన్ని గుర్తు చేస్తుంది.

# కేసీఆర్ మౌనవ్యూహం... బీఆర్ఎస్‌కు మరిన్ని కష్టాలు !



హైదరాబాద్,భారత రాష్ట్ర సమితిలో ఏర్పడిన అంతర్గత సంక్షోభం క్రమంగా పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం పెరుగుతోంది. అదే సమయంలో కవితకు వ్యతిరేకంగా విశ్లేషణలు వస్తున్నాయి. కేసీఆర్ కుమార్తెగా తప్ప ఆమెకు ఎలాంటి గుర్తింపు లేదని..సొంత పార్టీ అంటూ పెడితే కార్పొరేటర్ గా కూడా గెలవలేరని ప్రో కేటీఆర్ సానుభూతిపరులు ప్రచారం చేస్తున్నారు. ఈ మొత్తం విషయంలో కేసీఆర్ మౌనం పాటిస్తున్నారు. స్పందించవద్దని పార్టీ నేతలకు చెబుతున్నారు.

మౌన వ్యూహానికే ఓటేసిన కేసీఆర్

కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానికి ప్రత్యేకమైన పాత్ర ఉంటుంది. ఏదైనా పెద్ద సమస్యల వచ్చినప్పుడు ఆయన దాని గురించి పట్టనట్లే ఉంటారు. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని అనుకుంటారేమో కానీ మౌనాన్ని పాటిస్తారు. చివరికి ఓ నిర్ణయం తీసుకుంటారు. ఆ నిర్ణయానికి అందరూ అంగీకరించాల్సిన అవసరాన్ని కల్పిస్తారు. అయితే అది ప్రభుత్వ వ్యవహారాల్లో ఎక్కువగా జరిగింది. పార్టీ వ్యవహారాల్లో ఇలాంటి మౌనం వర్కవుట్ అవుతుందా లేదా అన్నది చెప్పడం కష్టం. ఇప్పుడు కవిత విషయంలో కేసీఆర్ అదే మౌన వ్యూహం పాటిస్తున్నారు.

కవిత అంశంపై మాట్లాడవద్దని పార్టీ క్యాడర్ కు సంకేతాలు

కవిత అంశంపై కేసీఆర్ మౌనంగా ఉంటున్నారు. కేటీఆర్, హరీష్ రావులతో మాత్రమే ఈ అంశంపై మాట్లాడారు. వారిని కూడా బహిరంగంగా స్పందించవద్దని కేసీఆర్ సూచించారని చెబుతున్నారు. కవిత వ్యూహం ఏమిటో స్పష్టంగా ఇంకా తెలియనందున సైలెంటుగా ఉండటం మంచిదని కేసీఆర్ భావిస్తున్నారు. అయితే కవితను పిలిపించి మాట్లాడే విషయంలోనూ కేసీఆర్ తటపటాయిస్తున్నారు. కవిత ఫామ్ హౌస్ కు వెళ్లలేదో..కేసీఆర్ నుంచి పిలుపు రాలేదో స్పష్టత లేదు. కేసీఆర్ ను కవిత కలిస్తే అదో రాజకీయ హైడ్రామా అవుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేసీఆర్ దాన్ని కోరుకోవడం లేదని అనుకోవచ్చు.

మౌనం ఒక్కో సారి సమస్యను పెంచుతుంది !

రాజకీయంగా ఏర్పడే సమస్యలను వీలైనంత త్వరగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. వారేం చేస్తారో అని చూస్తూ కూర్చుకుంటే అసంతృప్తిలో ఉన్న వారిలో అసహనం పెరిగిపోతుంది. కేసీఆర్ కవిత విషయంలో వేచి చూడాలన్న అభిప్రాయంలో ఉంటే అది మైనస్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కవిత సొంత పార్టీ పెట్టుకుంటే%% సక్సెస్ కాలేకపోవచ్చు కానీ ఖచ్చితంగా బీఆర్ఎస్ కు నష్టం జరుగుతంది. ఇప్పటికే పతనం దిశగా చాలా దూరం వెళ్లింది. పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లలో డిపాజిట్ రాలేదంటే..ఎన్ని విశ్లేషణలు చేసుకున్నా ఘోరమైన పతనం దిశగా ఉన్నట్లే. ఇప్పుడు కవిత కూడా రెబల్ గా మారితే.. అది మరింత పతనానికి దారి తీస్తుంది. మరి కేసీఆర్ అటు పార్టీ.. ఇటు కుటుంబం.. ఇక కుమార్తె .మధ్య బ్యాలెన్స్ చేసుకుని.. ఏ బంధమూ పగులకుండా చూసుకోవాలనుకుం టున్నారు. అది సాధ్యమవుతుందా లేదా అన్నదే కీలకం.

# జగన్ కే నష్టం అంటూ విజయసాయి సంచలన ట్వీట్



అమరావతి,మాజీ ఎంపీ మాజీ రాజకీయ నాయకుడు అయిన విజయసాయిరెడ్డి గత కొన్ని రోజులుగా ఉన్న సైలెంట్ ని బద్ధలు కొట్టారు. సుదీర్ఘమైన ట్వీట్ తో ఆయన వైసీపీకి గట్టి కౌంటర్ ఇచ్చారు నన్ను అనవసరంగా కెలుకుతున్నారు. జగన్ కోటరీకి ఇది అలవాటు అయింది అని ఫైర్ అయ్యారు నన్ను కెలికి జగన్ కి నష్టం చేయాలని చూస్తున్నారు అని ఘాటు వ్యాఖ్యలే చేశారు.తాను పొలిటికల్ గా ఫ్రీ బర్డ్ అని ఆయన చెప్పారు. తాను ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్ళిన మాట వాస్తవమే అని కూడా ఆయన కుండబద్దలు కొట్టారు. అయితే తప్పేంటి అన్నట్లుగా మాట్లాడారు. తనకు క్రిష్ణ కుటుంబంతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని ఆయన అన్నారు.ఆ పరిచయంతోనే తాను అక్కడికి వెళ్ళాను అని ఆ సమయానికి టీడీపీ నేత టీడీ జనార్ధన్ కూడా వచ్చారని అదంతా కాకతాళీయం తప్పించి మరేమీ లేదని ఆయన అన్నారు ఏ రకమైన చర్చలూ అక్కడ జరగనే లేదని సాయిరెడ్డి స్పష్టం చేశారుఅయినా లిక్కర్ స్కాం లేదని ఒక వైపు జగన్ చెబుతూంటే ఆయన కోటరీ మాత్రం లేని లిక్కర్ స్కాం కోసం నేను టీడీపీ వారితో కూర్చుకుని చర్చలు జరిపాను అని ఆరోపణలు చేయడమే విడ్డూరంగా ఉందని అన్నారు. తాను ఈ జన్మలో టీడీపీలో చేరేది లేదని ఎపుడో చెప్పాను అని కూడా ఆయన అన్నారు.అయినా తాను టీడీపీలో చేరాలీ అనుకుంటే చంద్రబాబునో లోకేష్ నో కలుస్తాను కానీ వేరే వ్యక్తులతో ఎందుకు భేటీ అవుతాను అని ఆయన ప్రశ్నించారు. తాను రాజకీయాలను వదిలేసిన వ్యక్తిని అని తాను ఎవరితో భేటీ అయితే ఎందుకు నొప్పి అని జగన్ కోటరీని ప్రశ్నించారు. అనవసరంగా తనను కెలికి జగన్ కి నష్టం తేవాలనే కోటరీ అనుకుంటోందని ఆయన అన్నారు.తాను చేయని తప్పుల ను నెత్తిన వేసుకుని 21 కేసులకు 2011లో జైలుకు వెళ్ళాను అని ఆయన చెప్పారు. ఇపుడు కూడా జగన్ మీరు లిక్కర్ కేసులు నెత్తిన వేసుకోవాలని చెబితే తాను ఒప్పుకునేవాడినేమో అన్నారు. కానీ జగన్ కోటరీ కోసం కేసులను తాను ఎందుకు భరించాలని ఆయన ప్రశ్నించారు. గత నాలుగేళ్ళుగా తనను వైసీపీలో అవమానించిన కోటరీ ఇంకా తనను వేధిస్తోంది అని అన్నారు.కోటరీ మాటలనే జగన్ నమ్ముతున్నారని ఆయన విమర్శించారు. కోటరీ చెప్పినది విని జగన్ తనను పక్కన పెట్టారని కూడా ఆయన అన్నారు. జగన్ కోటరీకి రాజకీయంగా ఎలాంటి అనుభవం లేదని వారి అనాలోచిత చర్యల వల్లనే జగన్ కి నష్టం చేకూర్చాలని భావిస్తున్నారు అని ఆయన విమర్శించారు. తనను ఇరిటేట్ చేసి కెలికితే జగన్ కే నష్టం అని ఆయన స్పష్టంగా చెప్పారు. అయినా కోటరీ కెలుకుతోంది అంటే ఎలా అని ఆయన అన్నారు. తాను సైలెంట్ గా ఉ ఒడడం నచ్చడం లేదు వారికి అని ఆయన మండిపడ్డారు.మొత్తం మీద చూస్తే తనను కెలకవద్దు అని విజయసాయిరెడ్డి హెచ్చరిస్తున్నట్లుగానే ఉంది. తనను కెలకడం వల్ల కోటరీకి పోయేది ఏదీ లేదని జగన్ కే నష్టం అన్నారు. ఇక తాను మూడు తరాలుగా వైఎస్సార్ కుటుంబానికి సన్నిహితుడనని చెప్పుకున్నారు. ఆయన తాజాగా చేసిన సుదీర్ఘమైన ట్వీట్ లో సైతం జగన్ కి నష్టం కలిగించాలని చూస్తున్నారు అనే అంటున్నారుజగన్ మీదనే ఆయన ఒకింత సాఫ్ట్ కార్నర్ ని చూపిస్తున్నారు అని అంటున్నారు. మరి కోటరీ వర్సెస్ విజయసాయిరెడ్డి గా మారి ఆయన పార్టీ నుంచి దూరంగా ఉన్న ఈ వ్యవహారంలో అధినాయకత్వం జోక్యం చేసుకుని కోటరీని కంట్రోల్ లో పెట్టి సాయిరెడ్డి గురించి ఏమీ అనకుండా చూస్తుందా లేక కెలికి తనకే నష్టం తెచ్చుకుంటుందా అన్నది చూడాలని అంటున్నారు.

# త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు



న్యూఢిల్లీ, ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ- ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

# భారత్ లక్ష్యంగా అణ్వాయుధాలను పాకిస్తాన్ ఆధునీకరిస్తోంది



ఇస్లామాబాద్: పాకిస్తాన్ భారతదేశంను తమ ఉనికికి ముప్పుగా ఉందని భావిస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ నివేదిక వెల్లడించింది. అయితే భారత్ మాత్రం పాకిస్తాన్ అంతగా ముఖ్యమైంది కాని భద్రత సమస్యగా పరిగణిస్తున్నట్లుతెలిపింది. ప్రపంచవ్యాప్త ముప్పులపై అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ సంచలన విషయాలు వెల్లడయ్యాయి.ఈ రిపోర్టు ప్రకారం పాకిస్తాన్ సైన్యం యుద్ధభూమి అణ్వాయుధాల అభివృద్ధితో సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు తెలిపింది. భారత్ తమ ఉనికికి ముప్పు ఉందని పాకిస్తాన్ భావిస్తోంది. భారతదేశ సాంప్రదాయ సైనిక ఆధిక్యతను ఎదుర్కొనేందుకు యుద్ధభూమిలో అణుఆయుధాల అభివృద్ధి సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుందని నివేదిక స్పష్టం చేసింది. పాకిస్తాన్ కు చైనా సాయానికి ఇదో ప్రత్యేక ఉదాహరణగా చెప్పవచ్చు.పాకిస్తాన్ తన అణు ఆయుధాగారాన్ని ఆధునీకరిస్తోందని అణు పదార్థాల భద్రతను, అణు కమాండ్, నియంత్రణను పటిష్టం చేస్తోందని కూడా నివేదిక తెలిపింది. పాకిస్తాన్ దాదాపుగా విదేశీ సరఫరాదారులు, మధ్య వర్తుల నుంచి సామూహిక వినాశనఆయుధాలకు సంబంధించిన వస్తువులను సేకరిస్తోందంటూ బాంబు పేల్చింది. చైనా, టర్కీ, యూఏఈల నుంచి ఆయుధాలను పాక్ దిగుమతి చేసుకుంటోందని తెలిపింది.అంతేకాదు పాక్ ప్రధాన ప్రాధాన్యతలు ప్రాంతీయ పొరుగు దేశాలతో సరిహద్దుల్లో జరిగే ఘర్షణలు, తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్తాన్ ,బలూచ్ జాతీయవాద మిలిటెంట్ల దాడులు పెరుగుదల,ఉగ్రవాద వ్యతిరేక చర్యలు,అణు ఆధునీకరణగా ఉంటాయని రిపోర్టు తెలిపింది. గతేడాది పాక్ లో రోజువారీ కార్యకలాపాలు ఉన్నప్పటికీ 2024లో 2,500 మందికిపైగా ప్రజలను మిలిటెంట్లు చంపినట్లు తెలిపింది. చైనా ఆర్థికంగ, సైనికంగా పాక్ ప్రధాన సహాయకుడిగా ఉందని అమెరికా ఉద్ఘాటించింది. పాకిస్తాన్ సాయుధ దళాలకు మద్దతు ఇచ్చే విదేశీ ఆయుధాలు, వస్తువులు, సాంకేతికత ఎక్కువగా చైనా నుంచి పొందినవేనని నివేదికలో పేర్కొంది. చైనా పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చే చైనా కార్మికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద దాడులు జరుగుతుండటంతో ఆ రెండు దేశాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది.

# వంశీకి వరుస షాక్‌లు...



విజయవాడ,వైఎస్సార్ కాంగ్రెస పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి.. ఇప్పటికే నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను నూజివీడు కోర్టు కొట్టివేసింది.. మరోవైపు.. వల్లభనేని వంశీనీ రెండోసారి కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు.. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వంశీని మూడు రోజులపాటు- కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు తాజాగా పిటిషన్ వేశారు.. ఇప్పటికే ఇదే కేసులో రెండు రోజుల పాటు వల్లభనేని వంశీని న్యాయస్థానం కస్టడీకి ఇచ్చింది.. అయితే, వంశీ సరిగా విచారణకు సహకరించక పోవటంతో మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు మరోసారి కోర్టు మెట్లు ఎక్కారు.. అయితే, పోలీసుల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన నూజివీడు కోర్టు.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.. కాగా, ఇప్పటికే పలు కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ పొందారు వల్లభనేని వంశీ.. కానీ, చివరల్లో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో కోర్టు వల్లభనేని వంశీపై పీటీ- వారెంట్‌కు అనుమతి ఇవ్వడంతో కథ అడ్డం దిరిగింది.. ఇక, నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీ పలుమార్లు అస్వస్థతకు గురయ్యారు.. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయన్ను పోలీసులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తుండగా.. ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు.. మరోవైపు.. ఈ విషయం తెలుసుకుని జీజీహెచ్‌కు చేరుకున్న వల్లభనేని వంశీ భార్య పంకజశ్రీని.. వంశీని కలిసేందుకు పోలీసులు అనుమతించలేదు.. దీంతో, ఆమె పోలీసులతో వాగ్వాదానికి దిగారు.మరోవైపు.. నూజివీడు కోర్టులో వల్లభనేని వంశీకి చుక్కెదురైంది. వంశీ మోహన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు వల్లభనేని వంశీ.. అయితే, దీనిపై వాదనలు విన్న న్యాయమూర్తి.. బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. వంశీ ప్రస్తుతం ఇదే కేసులో అరె÷-టసై విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం విదితమే.. ఇకపోతే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు పోలీసులు తీసుకొచ్చారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న వంశీకి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తీసుకొచ్చారు. వంశీ పోలీస్ కస్టడీలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ముందుగా కంకిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సోమవారం ఉదయం కంకిపాడు నుంచి గుంటూరు జీజీహెచ్‌లో చేర్చారు. వల్లభనేని వంశీ ఆరోగ్యపరిస్థితి తెలుసుకునేందుకు ఆయన భార్య పంకజశ్రీ గుంటూరు జీజీహెచ్‌కు వచ్చారు. వంశీని కలిసేందుకు పంకజశ్రీకి పోలీసులు అనుమతించలేదు. వైద్యం జరుగుతుందని, కలిసేందుకు వీలులేదని పోలీసులు స్పష్టం చేశారు. దాంతో పోలీసులతో వంశీ భార్య వాగ్వాదానికి దిగారు.

## తడిసిన ధాన్యం కొనాల్సిందే...

రంగారెడ్డి,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదుట సోమవారం రైతులు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో కొనుగోల పక్రియ మందకొడిగా సాగుతోందదని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్‌కి తీసుకువచ్చిన ధాన్యాన్ని నెలలకొద్దీ కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలకెత్తుతున్నాయని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకుంటు-న్నా వారిని పట్టించుకోవడం లేదంటూ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్య నాయక్ ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేష్, సీతారాం రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. ఒకానొక విషయంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, పార్టీ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల ధర్నా నేపథ్యంలో శ్రీశైలం???హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

# నితీష్ విచిత్ర ప్రవర్తన...ఈసారి పూలకుండీతో !



పాట్నా:బీహార్ సీఎం నితీష్ కుమార్ ఏడున్నర పదుల వయసు కలిగిన వారు. రాజకీయంగా చూస్తే అయిదు దశాబ్దాల అనుభవం ఉన్న నేత. ఆయన బీహార్ లో అత్యధికాలం పనిచేసిన సీఎం గా కూడా రికార్డు సృష్టించారు. నిజాయితీపరుడిగా అవినీతి మరక అంటని నేతగా నితీష్ కుమార్ కి ఎంతో పేరు ఉంది. అయితే నితీష్ కుమార్ ఇటీవల కాలంలో బహిరంగ సభలలో వేదికల మీద విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు.అని విపక్షాలు అంటున్నాయి.దాంతో అది విపక్షాలకు ఒక అస్త్రంగా మారుతోంది. నితీష్ మానసికంగా అలసిపోయారు అని ఆయన సీఎం గా పూర్తి సామర్ధ్యంతో పని చేయలేక పోతున్నారు అని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఈ విమర్శలను నితీష్ కుమార్ కి ఒకనాడు సన్నిహితుడుగా పేరు గడించి ఈ రోజున అక్కడ జన సురాజ్ పేరుతో కొత్త పార్టీతో జనంలోకి వస్తున్న రాజకీయ వ్యూహకర్త రాజకీయ పార్టీ అధినేత ప్రశాంత్ కుమార్ మొదట అన్నారు.ఆ తరువాత చూస్తే బీహార్ లో ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కూడా అంటున్నారు. కాంగ్రెస్ సైతం విమర్శిస్తోంది. ఇంతకీ నితీష్ కి ఏమైంది అన్నదే అంతటా చర్చగా ఉంది. ఇదిలా ఉంటే సోమవారం పాట్నాలో జరిగిన ఒక సమావేశంలో నితీష్ కుమార్ పాల్గొన్నారు.ఆయనకు స్వాగతం పలుకుతూ ఆ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ధార్థ పూలకుండీని చేతికి ఇచ్చి వెల్ కమ్ చెప్పారు. ఆ వెంటనే నితీష్ అదే పూలకుండీని ఆ అధికారి నెత్తిన పెట్టి ఆయనను చూస్తూ నవ్వుతూ ఉండిపోయారు. దాంతో అవాక్కు అవడం ఆ అధికారి వంతు అయింది. ఆ సభలో ఇది సరదాకు చేసినట్లు అనిపించినా జనాలకు కాస్తా వినోదంగా ఉన్నా ఒక సీనియర్ ముఖ్యమంత్రి సీనియర్ అధికారి నెత్తిన పూలకుండీని పెట్టడం ఏంటి అన్న చర్చకు దారి తీసింది.నితీష్ గతంలో కూడా ఒక బహిరంగ సభలో జాతీయ గీతం ఆలపిస్తూంటే నవ్వుతూ ఎవరితో పలకరిస్తూ ఉన్నారని కూడా ప్రచారం సాగింది. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాట్నాకు వచ్చినపుడు కూడా నితీష్ కొంత వింతగా ప్రవర్తించారు అని విపక్షాలు విమర్శించాయి. ఇపుడు ఇదే అంశం మీద మరోసారి తేజస్వి యాదవ్ బీహార్ సీఎం నితీష్ కుమార్ ఈ మధ్య చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీని మీదనే ప్రజలు అంతా చర్చించుకుంటున్నారు అని ఆయన అన్నారు.మొత్తం మీద చూస్తే మరి కొద్ది నెలలలో బీహార్ లో అసెంబ్లీకి ఎన్నికలు వస్తున్నాయి. ఈ సమయంలో ఎన్డీయే మరోసారి గెలవాలని చూస్తోంది. ఎన్డీయే సీఎం అభ్యర్థిగా నితీష్ కుమార్ నే ఉంచాలని జేడీయూ కోరుతున్న నేపథ్యం ఉంది. నితీష్ నే మళ్ళీ జనం ముందు ఉంచి ఎన్నికలకు వెళ్ళాలని చూస్తున్న వేళ నితీష్ ఈ విధంగా వ్యవహరించడం విపక్షాలకు ఒక ఆయుధాన్ని అందిస్తోంది అని అంటున్నారు.

# అమెరికాలో కాల్పుల కలకలం..11 మందికి గాయాలు



వాషింగ్టన్,అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. నార్త్ కరోలినాలోని ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. లిటిర్ రివర్ ప్రాంతంలో రాత్రి 9.30గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు ఈ దారుణానికి పాల్పడారు. దీంతో ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రజలు పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఈ దాడిలో 11 మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించినట్లు హారీ కౌంటీ పోలీసులు వెల్లడించారు.సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర విభాగాలు ఘటనాస్థలానికి వెళ్లి సహాయక చర్యలను చేపట్టాయి. భారీ సంఖ్యల అంబులెన్స్ లు అక్కడికి చేరాయి. నివాస సముదాయాల మధ్య ఎవరు కాల్పులు జరిపారనే విషయాలు మాత్రం తెలియరాలేదు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు.కాగా ఈ మధ్యే సౌత్ కరోలినాలో అరాచకశక్తుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. గత నెలలో ఇదే విధంగా దక్షిణ కరోలినాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన మిర్టిల్ బీచ్ లో దుండుగులు కాల్పులకు పాల్పడటంతో ఓ వ్యక్తి మరణించాడు.11 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో ఘటనలో నార్త్ ఓషన్ బౌలేవార్డ్ లో ఓ వ్యక్తి ప్రజలపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడటంతో

Printed, Published & Owned by MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From SPOORTHI PUBLICATIONS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: MEDE SHANTHI KUMAR.